CCPS An AIChE Technology Alliance Center for Chemical Process Safety
www.aiche.org/ccps


Process Safety Beacon


http://www.aiche.org/CCPS/Publications/Beacon/index.aspx
Messages for Manufacturing Personnel


This issue sponsored by ioMosaic
www.iomosaic.com

# మీరు మార్పులను గుర్తించగలరా?

September 2016




అమెరికాలోని అట్లాంక్ సముద్రంలో భూమికి మైలు దూరంలో గల ఒక ఓడపై అగ్ని ప్రమాదం 2014 సం॥లో సంభవించింది.ఒక పనివాడు రౌండ్సులో తిరిగుతూ ఓడలో ఒక మూల చిన్న మంటను నాలుగు ప్రొపెలర్ల పైభాగంలో గమనించాడు. ఆ ఏరియాను వదలి ఆ సంగతి బ్రిడ్జి దగ్గర తెలియజెసాడు. సరియైన అత్యవసర సహాయ చర్యలు తీసుకున్నారు. ఓడలో గల అగ్నిమాపక యంత్రాలతో (CO2) మంటను వెంటనే నిలువరించడం ద్వారా ఆ ఓడలో ప్రయాణిస్తున్న 174 మంది సిబ్బంది సురక్షితంగా ఉన్నారు.

ఆ ఓడకు నాలుగు ప్రొపలషన్ ఇంజన్లు ఉన్నాయి. (1) వాటి సిలెండర్లకు ఇంధనం ఒక ట్రెడ్డ్ వేరియబల్ కప్లింగ్ ద్వారా అందిస్తారు. (2) ప్రతీ ఇంజనకు నాలుగు కప్లింగ్‌లు ఉన్నవి. ట్రెడ్డ్ కప్లింగ్స్ సిలెండర్‌లోనికి చొచ్చుకునేటట్లుగా అమర్చుటకు ఉద్దేశించబడినవి. అగ్ని ప్రమాదం జరిగిన చోట నాలుగు కప్లింగ్‌లలో మూడు కప్లింగ్స్ బదులుగా సిలెండర్‌కు రబ్బరు హోసులను అమర్చారు. (3) ఒక హోసుపాడై దాని ద్వారా బయటికి ఆయిల్ చిమ్ముతూ వేడిగా ఉన్న ఇంజను పోగ గోట్టము పై పడటము వలన ఇంజను ద్వారా వెలువడే ఉష్ణంతో కలిసి మంటను వ్యాప్తి చేసింది.

Reference: United States Coast Guard Marine Safety Alert 12-14, Washington, DC, November 3, 2014.

## మీరు ఏమి చెయ్యాలి?

ఈ ప్రమాదం ప్రయాణికులు ఉన్న ఓడ మీద జరిగింది, ఇదే సంఘటనకు మీ ప్రోసెస్ ప్లాంటునందు కూడా జరిగే అవకాశము ఉంది. మెనెజ్‌మెంట్ ఆఫ్ చేంజి సరిగా అమలు చేయకపోవడం వలన. (MOC) బహుశా ముఖ్యమైన అంశం ఏమిటంటే మార్పును గమనించడం. మార్పును గమనించడంలో విఫలమైతే, అది MOC ప్రోసిజర్‌లో ఎప్పటికి నమోదుకాదు.

- ఏదైనా ఒక యంత్ర పరికరాన్ని, బాగు చేస్తున్నప్పుడు, సరియైన యంత్ర భాగాలను వాడండి.
- మీప్లాంటు యొక్క MOC ని సరిగా అర్ధం చేసుకోండి. వాటిని అమలు చేయడంలో మీ పాత్రను పాటించండి.
- మీ ప్రొసీజర్స్‌లో యంత్రాలను, ఇన్స్ట్రుమెంటేషన్, కంట్రోల్స్, ప్రోసెస్ కంట్రోల్ కంప్యూటర్ సాఫ్టువేర్, మెటీరియల్స్, మరియు భద్రతా నియమాల వచ్చినమార్పులను గమనించండి.
- మీ ప్లాంటులో ఏదైనా డిజైను మార్చవలసివస్తే, ఆ డిజైన్ యొక్క ఓరిజినల్ బేసిస్‌గా తీసుకొని మార్పులను తీసుకురండి. ఆ మార్పులను MOC లో పొందుపరచండి.
- ఏదైనా మార్పు జరిగిందని మీకు అనుమానం వస్తే, దాని గురించి వివరం అడగండి. ఖద్రంగా, మార్పులను మీ MOC లో పొందుపరచండి.
- మీ ప్లాంటు నందు ఏమైనా మార్పులను గమనిస్తే, అవే మార్పులను మీ MOC ప్రోసీజర్స్‌లో పొందుపరిచే లాగా చర్యలుగైకొనండి.

**ఎవరూ గుర్తించలేని మార్పులను మనం సరిగ్గానిర్వహించలేము**

©AIChE 2016. All rights reserved. Reproduction for non-commercial, educational purposes is encouraged. However, reproduction for any commercial purpose without express written consent of AIChE is strictly prohibited. Contact us at ccps_beacon@aiche.org or 646-495-1371.

The Beacon is usually available in Arabic, Afrikaans, Chinese, Czech, Danish, Dutch, English, French, German, Greek, Gujarati, Hebrew, Hindi, Italian, Japanese, Korean, Malay, Marathi, Persian, Polish, Portuguese, Romanian, Russian, Spanish, Swedish, Telugu, Thai, Turkish, and Vietnamese.